# గులాబీ జెండా.. నిరుపేదలకు అండ

- ప్రచారంలో దూసుకెళ్తున్న బీఆర్ఎస్
- ప్రగతిని చూసి ఓటెయ్యాలని పిలుపు
- నీరాజనం పలుకుతున్న ప్రజలు



అయిజలో ప్రచారం చేస్తున్న ప్రజా ప్రతినిధులు, గులాబీ సైన్యం


అయిజ, నవంబర్ 26 : ఎన్నికల ప్రచారంలో గులాబీ దళం జోరు పెంచింది. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులే అలంపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడి గెలుపునకు బాటలు వేస్తాయని బీఆర్ఎస్ శ్రేణులు చెబుతున్నారు. ఇంటింటి ప్రచారంలో కారు దూసుకెళ్తున్నది. గులాబీ జెండానే నిరుపేదలకు అండగా ఉంటుందని వివరిస్తున్నారు. ఆదివారం అయిజ పట్టణంతోపాటు ఉప్పల, పులికల్, ఉత్తనూర్, భూంపురం, మేడికొండ తదితర గ్రామాల్లో గులాబీ దళం ఇంటింటి ప్రచారం ముమ్మరంగా చేపట్టారు. ఎన్నికల ప్రచారంలో గులాబీ దళం మరింత దూకుడు పెంచింది. ప్రచారం ముగిసేందుకు రెండు రోజులే గడువు ఉండటంతో పురవీధుల గుండా ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలు, మ్యానిఫెస్టోలో ప్రకటించిన అంశాలను ప్రజలకు వివరిస్తున్నారు. సీఎం కేసీఆర్ అమలు చేసిన పథకాలు, అభివృద్ధి పనుల ప్రగతిని చూసి ఓటు వేయాలని కోరుతున్నారు. ఇంటింటికీ వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులకు జనం నీరాజనం పలుకుతున్నారు. ఈ నెల 30న పోలింగ్ రోజు బీఆర్ఎస్ అభ్యర్థి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు, పాల్గొన్నారు.



మునుగాలలో ప్రచారంలో సర్పంచ్ విజయలక్ష్మి

### అభివృద్ధికి సహకరించాలి

రాజోళి, నవంబర్ 26 : గ్రామాలాభివృద్ధి గులాబీ సర్కారుతోనే జరుగుతుందని, కారు గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని సీనియర్ నాయకుడు వడ్డేపల్లి శ్రీనివాసులు, రాజోళి సర్పంచ్ వెంకటేశ్వరమ్మగోపాల్ ప్రజలను కోరారు. ఆదివారం మండలంలోని పలు వీధుల్లో ఎన్నికల ప్రచారాన్ని పార్టీ కార్యకర్తలతో కలిసి నిర్వహిస్తూ చల్లా మద్దతుదారుడు విజయుడిని భారీ మెజారిటీతో గెలిపించి కారుకు అండగా నిలవాలన్నారు. తెలంగాణలో కారు సర్కార్‌తోనే ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, అన్నివర్గాల ప్రజలకు బీఆర్ఎస్ పాలనలో సమన్యాయం జరుగుతందని పేర్కొన్నారు. కేసీఆర్ అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. ప్రజలు కాంగ్రెస్ నాయకులు మాటలు నమ్మొద్దని వారి హామీ గాలిలో మేడలు కట్టడమే అని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..



మేడికొండలో ప్రచారం పాల్గొన్న సర్పంచ్ తిప్పారెడ్డి



వడ్డేపల్లి : పైపాడులో ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు



రాజోళిలో ప్రచారంలోపాల్గొన్న మహిళలు



రాజోళిలో ప్రచారంలో పాల్గొన్న నేతలు

### పల్లెల్లో కదిలిన సైన్యం

వడ్డేపల్లి, నవంబర్ 26 : పోలింగ్ గడువు సమీపిస్తుండటంతో పల్లెలు, పట్టణాల్లో ఎన్నికల ప్రచారం ఊపందుకున్నది. సీనియర్ నాయకులు, యువనాయకులు, మహిళలు ప్రచారం చేస్తుండగా వారివెంట బీఆర్ఎస్ అభిమానులు సైన్యంలా కదిలివస్తున్నారు. సీఎం కేసీఆర్ పథకాలను వివరిస్తూ చల్లా వెంకట్రామిరెడ్డి బలపర్చిన అభ్యర్థి విజయుడిని గెలిపిద్దామని ఓటర్ల తెలుపుతున్నారు. కల్యాణలక్ష్మి, రైతుబంధు, పెరిగిన పింఛన్లు ఇంటింటికీ నల్లా, సాగునీరు, 24 గంటల కరెంటు, కేసీఆర్ కిట్, రైతువేదికలు, పంచాయతీ భవనాలు ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు కేసీఆర్ పాలనలో జరిగాయని మాజీ ఎంపీటీసీ మధుసూదన్‌రెడ్డి ఓటర్లకు మరోసారి గుర్తుచేస్తూ కారుగుర్తుకు ఓటెయ్యాలని కోరారు. వీరి వెంట సురేశ్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ జయన్న, సతీశ్ కుమార్, ఆంజనేయులు, ఇంద్రయ్యశెట్టి, వినోద్, మహేంద్ర, ఆంజనేయులు పాల్గొన్నారు.

### మునుగాలలో ఇంటింటి ప్రచారం

ఇటిక్యాల, నవంబర్ 26 : మండలంలోని మునుగాల గ్రామంలో ఆదివారం సర్పంచ్ కొప్పుల విజయలక్ష్మి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని మహిళా ఓటర్లకు ప్రభుత్వ అభివృద్ధి పథకాలను వివరిస్తూ బీఆర్ఎస్ అభ్యర్థి విజయుడి గెలుపుకోసం కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రచారంలో అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, రంగుసుమలత తదితరులు ఉన్నారు.



రాజోళిలో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



ఉప్పలలో ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

తెలంగాణను దేశానికి రోల్ మాడల్‌గా చేసినోళ్లకా?

అవినీతి అరాచకాలకు కేరాఫ్‌గా మార్చినోళ్లకా?

నీ ఓటు ఎవరికి?

తెలంగాణమా తేల్చుకో

## నేడు బస్వాభిషేకం



గుంత రామలింగేశ్వరస్వామి

అయిజ, నవంబర్ 26 : పట్టణంలోని భ్రమరాంబిక, గుంత రామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం పరమశివుడికి బస్వాభిషేకం నిర్వహించనున్నట్లు అర్చకులు రఘుశర్మ తెలిపారు. ఉదయం శివస్వాములు, రాత్రి భక్తులతో బస్వాభిషేకం చేయించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం భక్తులకు లక్ష్మి రమణ ట్రేడర్స్ యజమాని అరుణబాయి, సుధాకర్‌లు అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు బస్వాభిషేకంలో పాల్గొనాలని కోరారు.

## ఆర్డీఎస్ ఆనకట్టకు స్థిరంగా వరద

అయిజ, నవంబర్ 26 : కర్ణాటకలోని ఆర్డీఎస్ ఆనకట్టకు వరద స్థిరంగా కొనసాగుతోంది. ఆదివారం ఆర్డీఎస్ ఆనకట్టకు 5,468 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో ఉండగా, ఆనకట్టపై నుంచి దిగువన ఉన్న సుంకేసుల బ్యారేజీకి 4,968 క్యూసెక్కులు చేరుతున్నాయి. ఆర్డీఎస్ ప్రధానకాల్వకు 540 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ఆర్డీఎస్ ఆనకట్టలో 8.7 అడుగుల మేర నీటి మట్టం ఉన్నట్లు ఆర్డీఎస్ ఈఈ విజయ్‌కుమార్ రెడ్డి తెలిపారు. తుమ్మిళ్ల పథకం పంప్ ద్వారా నీటి విడుదల కొనసాగుతుందని పేర్కొన్నారు.

**టీబీ డ్యాంకు ఇన్‌ఫ్లో ..**

కర్ణాటకలోని తుంగభద్ర డ్యాంకు ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. ఇన్‌ఫ్లో 490 క్యూసెక్కులు ఉండగా, అవుట్‌ఫ్లో 9,631 క్యూసెక్కులు ఉంది. 105.788 టీఎంసీల పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం కలిగిన డ్యాంలో ప్రస్తుతం 16.063 టీఎంసీల నీటి నిల్వ ఉంది. 1633 అడుగుల గరిష్ఠ నీటి మట్టానికి, ప్రస్తుతం 1595.33 అడుగుల నీటి మట్టం ఉన్నట్లు డ్యాం సెక్షన్ అధికారి రాఘవేంద్ర తెలిపారు.

## నేడు సత్యనారాయణస్వామి వ్రతాలు

ఇటిక్యాల, నవంబర్ 26 : కార్తీక పౌర్ణమి సందర్భంగా సోమవారం బీచుపల్లి క్షేత్రంలోని కోదండరామస్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలను నిర్వహించనున్నట్లు ఆలయ మేనేజర్ సురేందర్ రాజు ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 7.30 గంటలకు కోదండరాముల కల్యాణం నిర్వహించిన అనంతరం సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన దలిచిన భక్తులు రూ.1,116 చెల్లించి వ్రతాల్లో పాల్గొనాలన్నారు. అలాగే భక్తులు వెంట గంట, హారతిపల్లెం, పూలుపండ్లు తీసుకురావాలని, పూజాసామగ్రి ఆలయ కమిటీ అందజేస్తారన్నారు. ఈ సందర్భంగా రామతులసమ్మ ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజన వసతిని భక్తులకు ఏర్పాటు చేస్తారన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

అయిజ, నవంబర్ 26 : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్‌చౌక్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. భారత రాజ్యాంగం ద్వారానే సబ్బండ వర్గాలకు రిజర్వేషన్ హక్కులు వర్తిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఆంజనేయులు, ప్రభాకర్, రాజు, సుబ్బన్న, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.



భారత రాజ్యాంగ దినోత్సవంలో పాల్గొన్న ప్రజా సంఘాల నాయకులు